తెలుగు దినపత్రిక

సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

26-07-2026

ఆదివారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 168

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575



ధర్మేంద్ర రాజీనామా

విద్యార్థుల విజయం

- విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తేయాలి
- రాహుల్, మల్లికార్జున ఖర్గేలు మరింత గళం ఎత్తుతారు
- చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలి
- క్యాండిల్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 25, సిరి న్యూస్:

నీట్ పేపర్ లీకేజ్, విద్యావ్యవస్థలోని అక్రమాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ (ఛాత్ర/యువజన పోరాట వేదిక) ఆధ్వర్యంలో జరిగిన నిరసనలు, మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పంటి పరిణామాలతో విద్యార్థులు సాధించిన విజయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గట్టిగా సమర్థించారు. శనివారం విద్యార్థుల పోరాటానికి మద్దతుగా నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలు, సభల్లో ఆయన ప్రసంగించారు. యువ మిత్రుల మోహల్లో విజయ దరహాసం నాకు కనిపిస్తోంది.ఈ రోజు జన్ జీ అన్నదమ్ముళ్ల మోహల్లో విజయదరహాసం కనిపిస్తోంది..కాని ఇది సరిపోదు.జన్ జీ యువత 58 ఇంచుల ఛాతిని ఓడించి విద్యా శాఖ మంత్రి రాజీనామా వరకు తెచ్చారు.నీట్ పరీక్ష పత్రాలు లీక్ కావడంతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు...పోరాటం లో విద్యార్థులపైన పెట్టిన కేసులను ఎత్తివేయలేదు..కేంద్ర ప్రభుత్వం పరీక్షా నిర్వహణలో విఫలం కావడం వల్ల అనేక మంది విద్యార్థుల

మిగతా 2వ పేజీలో..

దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే.. 2

- రాజీనామా లేఖలో పేర్కొన్న ధర్మేంద్ర ప్రధాన్

ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

- ధర్మేంద్ర రాజీనామాపై కేటీఆర్ పోస్ట్



2

విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోదీ



2

- కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

ధర్మేంద్ర రాజీనామా.. యువత సాధించిన విజయం

- మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,జులై 25 :

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నీజీపీతోపాటు విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు

మిగతా 2వ పేజీలో..



ఇందిరమ్మ టవర్స్‌పై కాల్‌సెంటర్

- యూపీఐ ద్వారానే రూ.10వేల ఈఎండీ చెల్లించాలి
- ఇల్లు రాకపోతే అదే ఖాతాకు తిరిగి చెల్లిస్తాం
- దరఖాస్తు సమయంలో ఆధార్ నంబరు చాలు
- పదేళ్లు క్యూర్ పరిధిలో నివాసం ఉన్నవారికే
- 040-24603572ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

3

రియల్ ఎస్టేట్‌పై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నరేళ్లలో దాదాపు 40 శాతం 'రియల్' వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తోపాటు పేదల ఇళ్ల నిర్మాణానికీ ప్రాధాన్యత
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

3



కొత్త శకానికి జెన్ జీ నాంది..!

- యువతరం విజయమిది
- విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన కేంద్ర సర్కార్
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- ప్రహ్లాద్ జోషీకి అదనపు బాధ్యతలు
- ప్రజా విధానాలను మార్చే శక్తిగా ఎదిగిన నేటి యువతరం
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు రావాలి

3



ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

- డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి
- మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన



2

జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు



- కేంద్ర మంత్రులతో సీజేపీ ప్రతిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ

3



కమలనాథుల్లో షా టెన్షన్

- కరీంనగర్ పర్యటనతో రాష్ట్ర నేతల్లో పెరిగిన ఉత్కంఠ
- నేడు తెలంగాణకు రానున్న అమిత్ షా
- రాష్ట్ర పార్టీ పరిస్థితులపై కేంద్రానికి చేరిన సమగ్ర నివేదిక
- నేతల మధ్య విభేదాలపై అధిష్ఠానం ప్రత్యేక నిఘా

హైదరాబాద్, జూలై 26, సిరి న్యూస్:

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం రాష్ట్ర రాజకీయాలపై ప్రత్యేక

మిగతా 2వ పేజీలో..



రూ.547 కోట్లు కాదు.. రూ.1,000 కోట్లు!

- సత్తుపల్లి సైబర్ మోసాల కేసులో సంచలనం
- రంగంలోకి 'సిట్'
- రాష్ట్రంలోనే అతిపెద్ద సైబర్ ఆర్థిక నేరం
- టీసీఎస్టీ డీఎస్పీ మురళీధర ప్రసాద్ నేతృత్వంలో దర్యాప్తు

సత్తుపల్లి/ఖమ్మం, జూలై 25, సిరి న్యూస్ :

ఖమ్మం జిల్లాలో వెలుగులోకి వచ్చిన భారీ సైబర్ మోసాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ప్రారంభంలో రూ.547 కోట్ల అనుమానాస్పద లావాదేవీలుగా గుర్తించిన ఈ కేసు,

మిగతా 3వ పేజీలో..

ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

హైదరాబాద్,జులై 25, సిరి న్యూస్:

యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజీపీ కాక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పదన్నారు. దిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహా నగరంతోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిమంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారు. ఈ కార్యకమంలో కేటీఆర్ భావోద్వేగంతో ప్రసంగించారు. పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది అని కేంద్రాన్ని నిలదీశారు. దిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. దిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమన కాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. దిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకుల పై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే..

ఢిల్లీ, సిరి న్యూస్

తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. జంతర్ మంతర్‌తోపాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశ వ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు తాను రాజీనామా సమర్పించినట్లు వెల్లడించారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని, దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడం తన నైతిక బాధ్యతగా భావించినట్లు రాజీనామా లేఖలో ఆయన పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన 'నీట్'లో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని ధర్మేంద్ర గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతోపాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21న పరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ఈనెల 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేకమంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందన్నారు. పది రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానన్నారు.

ధర్మేంద్ర రాజీనామా.. యువత సాధించిన విజయం

మొదటిపేజీ తరువాయి

ధర్మేంద్ర ప్రధాన్ తలొగ్గుతూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్లు సీజీపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు స్పందించారు. తాజా సందర్భాన్ని దేశంలోని యువతకు ఇది ఒక గొప్ప విజయంగా హరీశ్ రావు అభివర్ణించారు.. సామాజిక దృక్పథంలో వస్తున్న మార్పు నిజంగానే కనిపిస్తోంది. విద్యార్థులందరికీ అభినందనలు.. అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఈ గొప్ప దేశంలోని విద్యార్థులు, యువత, 'జెన్‌జెడ్' టీంకు అభినందనలు. ఈ విజయం మీదే. మీకు మా మద్దతును అందించినందుకు సంతోషంగా ఉంది.. అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.



ఏవోయూ డిగ్రీ, పీజీ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, జూలై 25, సిరి న్యూస్:

డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ(ఏవోయూ) 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) ప్రవేశాల పోస్టర్‌ను యూనివర్సిటీ ప్రాంగణంలో వైస్‌ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సులు, పీ.జీ - ఎం.ఏ (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, అర్థశాస్త్రం, చరిత్ర, ప్రభుత్వ పాలనా శాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజ శాస్త్రం, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్), ఎం.కాం, ఎం.బి.ఏ, ఎం.బి.ఏ(హెచ్‌హెచ్‌సీఎం), ఎం.ఎస్సీ(వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, పర్యావరణ శాస్త్రం, గణితశాస్త్రం, అనువర్తిత గణితశాస్త్రం కోర్సులు), ఎం.ఎల్ఐఎస్సి, డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో అడ్మిషన్ లు జరుగుతున్నాయన్నారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను www.braouonline.in; లేదా www.braou.ac.in లో తెలుసుకోవచ్చన్నారు. డిగ్రీ కోర్సులో అడ్మిషన్ పొందడానికి ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత, లేదా పదో తరగతి తర్వాత ఏదేనీ రెండు సంవత్సరాల కోర్సు, డిప్లొమా, ఐటిఐ, పాలిటెక్నిక్, ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు కూడా అర్హులేనని పేర్కొన్నారు. పూర్తి సమాచారం, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 040 23680333 / 555 లలో లేదా టోల్‌ఫ్రీ నెం. 18005990101 లో సంప్రదించొచ్చని సూచించారు. అడ్మిషన్ ఫీజును నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్/డెబిట్ కార్డ్ లేదా టీఎస్ ఆన్ లైన్ ద్వారా చెల్లించొచ్చు అని వివరించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది ఆగష్టు 7, 2026 అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ. జి.పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు, వీసీ OSD ప్రొ. రవీంద్ర నాథ్ సోలమన్, ఎస్‌డీ అండ్ వీటీసీ డైరెక్టర్ ప్రొ. పల్లవి కాబ్డే తదితరులు పాల్గొన్నారు.

ధర్మేంద్ర రాజీనామా విద్యార్థుల విజయం

మొదటిపేజీ తరువాయి

నష్టపోయారు..రాహుల్ గాంధీ, మల్లిఖర్జున్ ఖర్గే, ఎంపీలు సభలో మరింత ఎక్కువ గళం ఎత్తుతారు..విద్యార్థులపైన పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి..చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి..అంబేద్కర్, ఇందిరమ్మ సాక్షి గా వేలాది మంది జన్ జీ యువత ఇక్కడికి తరలివచ్చారు..ఇక్కడికి వచ్చిన వారంతా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాదు..భారతదేశ యువత సాధించిన విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో రాసుకోదల్చుకోలేదు.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జన్ జీ పోరాట ఫలితం..పోరాటానికి ప్రధాని మోదీ తలవంచి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించాడు.. ఈ విజయం మీది..ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సరిపెట్టుకోకుండా అక్రమ కేసులను తొలగించడానికి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు సాయం కోసం ఈ ర్యాలీ చేపట్టాం..కుటుంబాలకు అండగా ఉంటాం.. మోదీ వైఫల్యాల పైన పోరాడుతామని వేలాది మంది అంబేద్కర్ సాక్షిగా వచ్చారు..ఈ దేశం జన్ జీ ది..దేశ భవిష్యత్తే యువతరం భవిష్యత్తు..దేశం భవిష్యత్తు బాగుంటే యువతరం భవిష్యత్తు బాగుంటుంది.. ప్రజాస్వామిక వాదులంతా దిక్కులు పిక్కటిల్లేలా యువతకు మద్దతు ఇచ్చారు. జంతర్ మంతర్ నుంచి జన్ జీ పార్లమెంటుకు వెళ్లాలి..రాజీవ్ గాంధీ 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు నుంచి 21 యేళ్ల నుంచి 18 యేళ్లకి తగ్గించారు..18 యేళ్ల కే యువతకు ఓటు హక్కు రావడం వెనుక రాజీవ్ గాంధీ ఉన్నారు..స్థానిక సంస్థలు, శాసనసభ, లోక్ సభ లు ప్రధానమైన చట్ట సభలు..మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు 73,74 రాజ్యాంగ సవరణ తీసుకువచ్చి స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి 21 యేళ్లకు తగ్గించారు..21 యేళ్లకు ఒక సోదరమణి త్రివేండ్రం మేయర్ అయ్యారు..సివిల్ సర్వీస్ కు అర్హత 21 ఏళ్లు మాత్రమే..21 ఏళ్లకు మన తెలుగమ్మాయి శ్రీ లక్ష్మి ఐఏఎస్ సాధించింది..మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన డి అనన్య అనే అమ్మాయి 22 ఏళ్లకు ఐఏఎస్ సాధించింది..32 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఐపిఎస్ సాధించారు..అసెంబ్లీ కి పోటీచేయడానికి మన దేశంలో 25 ఏళ్లు, రాజ్యసభకు 30 ఏళ్ల అర్హత పెట్టారు..జర్మనీ, బ్రిటన్ లాంటి దేశాల్లో 18 ఏళ్ల కే పోటీ చేసే హక్కు కల్పించారు..సింగపూర్ లో 21 యేళ్ల కే పోటీ చేసి ప్రధాన మంత్రి కావొచ్చు..ఆగస్టు మొదటి వారంలో అసెంబ్లీ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసే వయసు 21 ఏళ్లు గా ఉండాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం..పార్లమెంటులో రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే నాయకత్వంలో ఈ బిల్లును ఆమోదించేలా కృషి చేస్తాం..జన్ జీ యువత విద్యాశాఖ , ఐటీ శాఖల మంత్రులుగా ఉంటే దేశం ముందుకు పోతుంది..కేంద్రంలో కూడా విద్యా మంత్రి గా జన్ జీ కి అవకాశం కల్పించడానికి నేను రాహుల్ గాంధీ, ఇండియా కూటమితో మాట్లాడుతా..ప్రపంచానికి జన్ జీ గళం వినిపించాలి.. ఆ దిశగా మేం పనిచేస్తాం..పార్లమెంటులో ఒక్క శాతం లోపే జన్ జీ ప్రాతినిధ్యం ఉంది..ముప్పై శాతం ఉన్న జన్ జీ లకు చట్టసభల్లో అవకాశం కల్పించాల్సి ఉంది..21 యేళ్ల వయసు లో యువతీ యువకులు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఉండాలి..ఈడీ, సీబీఐ లాంటి వాళ్లతో అక్రమ కేసులు పెట్టి రాజకీయ పార్టీలను లొంగదీసుకునే ప్రయత్నం చేశారు..మోదీని, కేంద్రాన్ని గుండె ధైర్యంతో లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించారు.. మమ్మల్ని అభినందిస్తున్నాను.ఈ సునామీ ఇంతటితో ఆగొద్దన్నారు.

విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోదీ

హైదరాబాద్,జులై 25, సిరి న్యూస్:

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గ్రదె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు. విద్యార్థుల డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రస్తుత ప్రభుత్వాలతో పాటు భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలకు కూడా ఒక కనువిప్పుగా మారాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

హైదరాబాద్, జూలై25, సిరి న్యూస్:

ఎల్‌నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హా ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.



రాజన్న ఆలయానికి మరో రూ.99.40 కోట్లు విడుదల

- **ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు**
- **గత బడ్జెట్‌లో రూ.50 కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.100 కోట్లు**

వేములవాడ, జూలై 25 :

దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే 2023 24 బడ్జెట్‌లో రూ.50 కోట్లు, 202425 బడ్జెట్‌లో రూ.100 కోట్లు విడుదలవగా శనివారం మరో రూ.99.40 కోట్లు విడుదల చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రూ.150 కోట్లతో సుమారు 45 శాతం పనులు పూర్తికాగా మరో రూ.99 కోట్లు విడుదల కావడంతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు మరింత వేగంగా జరగనున్నాయి.కాగా, విధులు మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు.

కమలనాథుల్లో షా టెన్షన్

మొదటిపేజీ తరువాయి

దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేడు కరీంనగర్ పర్యటనకు రానుండటంతో రాష్ట్ర బీజేపీలో రాజకీయ కదలికలు వేగం పుంజుకున్నాయి. రాష్ట్ర పార్టీ పరిస్థితులు, నాయకుల పనితీరుపై ఇప్పటికే కేంద్ర నాయకత్వానికి సమగ్ర నివేదిక చేరినట్లు ప్రచారం జరుగుతుండగా, అమిత్ షా పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

రాష్ట్ర నాయకత్వంపై అధిష్ఠానం దృష్టి


తెలంగాణ బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ ఇటీవల రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలం, నాయకుల పనితీరుపై సమగ్ర నివేదికను కేంద్ర నాయకత్వానికి అందించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు, నాయకుల సమన్వయంపై కూడా ఆయన ప్రత్యేకంగా సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కీలక నేతల మధ్య జరిగిన సమావేశాలు కూడా అధిష్ఠానం సూచనల మేరకే జరిగాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

అమిత్ షా సమావేశంపై ఆసక్తి

కరీంనగర్‌లో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న అమిత్ షా, రాష్ట్ర బీజేపీ ముఖ్య నాయకులతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గత పర్యటనల్లో పార్టీ పరిస్థితులు, నాయకుల పనితీరుపై నేరుగా సమీక్షించిన అనుభవం ఉండటంతో ఈసారి కూడా అలాంటి సమావేశం జరిగే అవకాశాలపై నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేతల్లో పెరిగిన ఉత్కంఠ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని పార్టీకి అనుకూలంగా మలచడంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదనే అభిప్రాయాలు బీజేపీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. మరోవైపు అంతర్గత విభేదాలు పూర్తిగా సమసిపోలేదనే చర్చ కూడా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమిత్ షా నాయకుల పనితీరు, పార్టీ కార్యక్రమాలపై ఆరా తీసే అవకాశం ఉందన్న అంచనాలతో పలువురు నేతలు గత కొంతకాలంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం.



ఎన్నికల వ్యూహానికి దిశానిర్దేశం?

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజల్లో పార్టీ విస్తరణ, కార్యాచరణపై అమిత్ షా కీలక సూచనలు చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన పర్యటన అనంతరం తెలంగాణ బీజేపీ రాజకీయ వ్యూహంలో కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముందనే చర్చ కూడా సాగుతోంది. రాష్ట్ర నాయకత్వానికి స్పష్టమైన కార్యాచరణను నిర్దేశించే పర్యటనగా ఇది నిలవొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

రియల్ ఎస్టేట్‌పై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

హైదరాబాద్, జూలై 25, సిరి న్యూస్ :



రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని, దీనిలో ఏమాత్రం నిజం లేదని రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని, అందువల్ల అలాంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. నగరంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, 40 శాతం వరకు ఫ్లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని చెప్పారు. గతన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యే నిదర్శనమని చెప్పారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనేగాక ప్రపంచంలోనే అందరి దృష్టినీ ఆకర్షిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామికవేత్తలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపారని చెప్పారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు.. రూ.7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్టు సుందరీకరణ పట్టాలెక్కనుంది' అని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కి.మీ తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అలాగే పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండో విడతగా 76 కి.మీ మేర రూ.24వేల కోట్ల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక త్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే సుందర నగరమైన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఫ్లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వీటిలో కొన్ని చిన్న చిన్న సమస్యలను సాఫ్ట్‌వేర్‌పరంగా 1520 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలుగా ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 23 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ టవర్స్‌పై కాల్ సెంటర్

హైదరాబాద్, జూలై 25 , సిరి న్యూస్:

హైదరాబాద్ మహా నగరంలోని పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు నగర నడిబొడ్డున సొంతింటిని అందించాలనే సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకొస్తూ ప్రజా ప్రభుత్వం క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ పథకంపై
ప్రజల్లో ఎలాంటి గందరగోళం, అపోహలు లేకుండా దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపులు, కేటాయింపు విధానం తదితర అంశాలపై పూర్తి సమాచారం అందించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ హెల్ప్‌లైన్‌ను హౌసింగ్ బోర్డు కార్యాలయంలో మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా 04024603572 నంబర్‌కు ఉదయం 9 నుంచి సాయంత్రం 6గంటల మధ్య ఫోన్ చేసి అధికారిక సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో సమాచారం తెలియజేయస్తామన్నారు. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఏ నియోజకవర్గానికి చెందిన ప్రజలు అదే నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. దరఖాస్తు దారులు ఎలాంటి విష ప్రచారాలను నమ్మకూడదని, మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్, వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. హైదరాబాద్ క్యూర్ ఏరియాలో నివసిస్తున్న అల్పాదాయ వర్గాల కుటుంబాల కోసం ఈ పథకాన్ని రూపొందించామని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల వరకు ఉండాలని తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించనున్నట్లు, అర్హత కలిగిన కుటుంబానికి ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తామని స్పష్టం చేశారు. అందిన దరఖాస్తులను డిజిటల్ విధానంలో పరిశీలించడంతోపాటు, క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర ధ్రువీకరణ నిర్వహిస్తామన్నారు. నిర్మిస్తున్న ఫ్లాట్ల సంఖ్య కంటే అర్హులైన సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా ఇండ్లను కేటాయిస్తామన్నారు. దరఖాస్తుదారు క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివాసం ఉండాలని, దరఖాస్తుదారు లేదా కుటుంబానికి ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ఫ్లాట్ లేదా ప్లాట్ ఉండకూడదని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఆధార్ నెంబర్ తెలియజేస్తే సరిపోతుందని, కుల, జీతభత్యాల ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని, లాటరీ సమయంలో వీటిని సమర్పించవచ్చునని తెలిపారు. దరఖాస్తు సమయంలో రూ.10 వేల చెల్లింపునకు యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్‌ను మాత్రమే ఉపయోగించాలని, ఒకవేళ ఇళ్లు మంజూరు కాకపోతే తిరిగి అదే ఖాతాకు ఆ మొత్తం వాపసు అవుతుందని పొంగులేటి చెప్పారు. పరిశీలన, కేటాయింపు, వాపసు తదితర సమాచారం పూర్తయ్యేవరకు మీసేవ రశీదు, చెల్లింపు రశీదు, దరఖాస్తు సంఖ్య, మొబైల్ నెంబర్‌లను యాక్టివ్‌గా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కో ఫ్లాట్ ఖరీదు రూ.40 నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని, ఇందులో ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీతో పాటు అన్‌డివైడెడ్ షేర్ కింద 20 నుంచి 25 గజాల స్థలాన్ని కూడా లబ్దిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేస్తుందని తెలిపారు. లబ్దిదారుడు కేవలం రూ.6 లక్షలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

న్యూదిల్లీ, జులై 25, సిరి న్యూస్:



జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం తమ ఆందోళనను విరమిస్తున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని, నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరితగతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామన్నారు. ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు డియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం దిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హా ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. దిల్లీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా డియా ఎదుట హా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి డియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీపేకి స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాధ్యాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత పోట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీపేకి అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

ధర్మేంద్ర రాజీనామాపై వాంగ్‌చుక్ హర్షం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. ఇది పట్టుదలతో యువత సాధించిన విజయని పేర్కొన్నారు. జెన్‌జీ, సీజేపీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం. ఇది శాంతి, ఓర్పు, నిరంతర పట్టుదలల విజయం. దేశంలోని సీజేపీ, జెన్ జీ యువతకు అభినందనలు. భయాన్ని వీడి దేశం నలుమూలల నుంచి పోరాటానికి కదలివచ్చిన పౌరులందరికీ ధన్యవాదాలు. ఇప్పటివరకు బాధ్యతాయుతమైన సమాధానం కోరాం. ఇకపై సంస్కరణల వైపు సాగుదాం' అని రాసుకొచ్చారు.

రూ.547 కోట్లు కాదు.. రూ.1,000 కోట్లు!

మొదటిపేజీ తరువాయి



దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ రూ.1,000 కోట్లకు పైగా అక్రమ ఆర్థిక లావాదేవీలతో కూడిన దేశ వ్యాప్త సైబర్ నెట్‌వర్క్‌గా మారే అవకాశాలు కనిపించడంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీసీఎస్బీ) ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను రంగంలోకి దించింది. డీఎస్పీ కె.వి.మురళీధర ప్రసాద్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందానికి విచారణ బాధ్యతలు అప్పగించారు. పలు రాష్ట్రాలకు విస్తరించిన నిధుల బదిలీలు, బ్యాంకు ఖాతాల వినియోగం, అంతర్జాతీయ లింకులు, మాస్టర్ మైండ్ల పాత్రపై సిట్ లోతైన దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసు రాష్ట్రంలో ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన అతిపెద్ద సైబర్ ఆర్థిక నేరాల్లో ఒకటిగా అధికారులు భావిస్తున్నారు. సైబర్ మోసాల ద్వారా దేశవ్యాప్తంగా వసూలైన డబ్బును అమాయకుల పేర్లతో తెరిచిన బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించి, అక్రమ నిధులను చట్టబద్ధమైన లావాదేవీలుగా మార్చే వ్యవస్థను నిందితులు ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. ప్రతి వారం దర్యాప్తు పురోగతి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

సత్తుపల్లి ప్రాంతానికి చెందిన ఓ యువకుడికి ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి అతని పేరుతో బ్యాంకు ఖాతాలు తెరిపించినట్లు నమోదైన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అనంతరం ఆ ఖాతాల ద్వారా భారీ స్థాయిలో అను మానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు విచారణ ప్రారంభించారు. ఇదే సమయంలో ఖమ్మంలోని వీఎం బంజారా పోలీస్ స్టేషన్లో నమోదైన మరో కేసులో కూడా ఇలాంటి తరహా లావాదేవీలు బయటపడటంతో రెండు కేసులను అనుసంధానం చేసి ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాలతో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. దర్యాప్తులో నిందితులు నిరుద్యోగ యువకులు, రోజు వారీ కూలీలు, చిన్న వ్యాపారులు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని లక్ష్యంగా చేసుకున్నట్లు గుర్తించారు. ఉద్యోగాలు, కమిషన్లు, వ్యాపార అవ కాశాల పేరుతో వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిపించి, ఏటీఎం కార్డులు, చెక్ బుక్ లు , ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత దేశవ్యాప్తంగా జరిగిన వివిధ సైబర్ మోసాల ద్వారా బాధితుల నుంచి వసూలైన డబ్బును ఈ ఖాతాల ద్వారా మరో ఖాతాలకు మళ్లించారు. ఇలాంటి మ్యూల్ అకౌంట్లు వందల సంఖ్యలో వినియోగించినట్లు తేలింది.

అనేక రకాల సైబర్ నేరాల అనుసంధానం

కొద్ది నెలల కిందట సత్తుపల్లి కేంద్రంగా 60 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. వీరిని జైలుకు పంపిన ఆ తర్వాత బెయిల్ పై వచ్చి దర్జాగా తిరుగుతుండడంతో సత్తుపల్లి , కల్లూరు ప్రాంత యువకులు అదే దారి పడుతున్నారు. ఈ నెట్‌వర్క్ కు స్టాక్ మార్కెట్ పెట్టుబడి మోసాలు, క్రిప్టో పెట్టుబడి పేరుతో మోసాలు, ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్లు, ఓటీపీ మోసాలు, మ్యాట్రిమోనీ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు వంటి పలు రకాల సైబర్ నేరాలతో సంబంధాలు ఉండొచ్చనే అనుమానంతో సిట్ కు కేటాయించారు. ఈ మోసాల ద్వారా వచ్చిన నిధులను మ్యూల్ ఖాతాల ద్వారా పలు బ్యాంకులకు బదిలీ చేసినట్లు అధికారు లు అప్పట్లో గుర్తించారు. నిధుల ప్రవాహం ఎక్కడి నుంచి ప్రారంభమైంది. చివరకు ఎవరి ఖాతాలకు చేరింది, విదేశీ సర్వర్లు లేదా క్రిప్టో వాలెట్ల వినియోగం ఉందా. అనే కోణంలో కూడా సిట్ అధికారులు విచారణ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న ఇతర సైబర్ నేర ముఠాలతో ఈ నెట్‌వర్క్ కు సంబంధాలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు ప్రకటించగా, మరికొందరి కోసం గాలింపు కొనసాగుతోంది. ప్రధాన నిందితుడు పోట్రు ప్రవీణ్ బిఆర్ఎస్ యువ నేతగా ఉన్నారు. సైబర్ మోసాల ద్వారా కొల్లగొట్టిన సొమ్మును తన వ్యక్తి గత రాజకీయ పలుకుబడి కోసం వినియోగించారు. వందలు అడిగిన వారికి వేల రూపాయలు అందజేశాడు. ప్రభుత్వం మారగానే ఆయన గుట్టు బయటపడింది. ఈ కేసులో ఇతర నిందితులు పొత్రు కళ్యాణ్, మోరంపూడి చెన్నకేశవ రావు జన్ముంనూరి శివకృష్ణ, ఉడుతనేని వికాస్ ఉన్నారు. ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి స్థాయి అనుచరులుగా ఇందులో కొందరికి ముద్ర ఉండడంతో వారిని ఆఖరున అరెస్ట్ చేశారు. రూ.547 కోట్ల అక్రమ లావాదేవీలు ఉన్నట్లు స్థానిక పోలీసులు తేల్చారు. ప్రస్తుతం ఈ కేసులో విదేశీ లింకులు రూ.547 కోట్ల నుంచి రూ.1,000 కోట్లకు పైగా అక్రమ ఆర్థిక లావాదేవీల ఉండడం, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ కేసులను సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు బదిలీ చేశారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో నమోదైన రెండు కేసుల ఆధారంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్తగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. వి.ఎం. బంజారా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుతో పాటు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో కేసును సైబర్ సెక్యూరిటీ బ్యూరో స్వాధీనం చేసుకుంది. ఈ వ్యవహారంలో సాంకేతిక ఆధారాలు, బ్యాంకు లావాదేవీలు, మనీలాండరింగ్ కోణాలపై లోతైన విచారణ చేపట్టనున్నారు. బ్యాంకు లావాదేవీల డిజిటల్ ట్రైల్ ఆధారంగా కీలక సూత్రధారులను గుర్తించే పనిలో దర్యాప్తు సంస్థలు నిమగ్నమయ్యాయి.

కొత్త శకానికి జెన్ జీ నాంది..!

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:

దేశవ్యాప్తంగా నీట్ పరీక్షల్లో చోటుచేసుకున్న అక్రమాలు, ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా యువతరం సాధించిన విజయం భారత రాజకీయ చరిత్రలోనే ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. 'పోరాడితే పోయేదేం లేదు... బానిస సంకెళ్లు తప్ప' అనే విప్లవాత్మక నినాదాన్ని నిజం చేస్తూ జెన్‌జీ యువత చేపట్టిన ఉక్కుపిడికిలి పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. విద్యార్థులు, సామాజిక కార్యకర్తల అలుపెరగని ఉద్యమానికి తలొగ్గుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయగా, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి విద్యా శాఖ అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

సోనమ్ వాంగ్‌చుక్ దీక్ష..

జెన్-జీ యుగపు స్ఫూర్తి

నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై, విద్యా వ్యవస్థలోని లోపాలపై ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన 26 రోజుల సుదీర్ఘ నిరాహార దీక్ష దేశవ్యాప్త జెన్ జీ యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలిచింది. డిజిటల్ యుగంలో సంప్రదాయ ఉద్యమాల రీతులకు భిన్నంగా యువతరం డిజిటల్ వేదికలను వాడుకుంటూ దేశంలోని ప్రతీ మూలకూ నిరసన జ్వాలలను విస్తరింపజేసింది. ఒకప్పుడు రైతులు, కార్మికులు, ఉద్యోగ సంఘాలకే పరిమితమైన ఉద్యమాలకు నేడు విద్యార్థులు, యువత ప్రాణవాయువు అందిస్తూ ప్రభుత్వ విధానాలను మార్చే స్థాయికి ఎదిగారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఒక్క పిలుపుతో దేశవ్యాప్త రణం..

గతంలో ప్రజలను సమీకరించి ఉద్యమం నిర్మించాలంటే నెలల తరబడి సమయం పట్టేది. కానీ ఈ డిజిటల్ కాలంలో ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్, వాట్సాప్ వంటి మాధ్యమాల ద్వారా నీట్ అంశం గంటల వ్యవధిలోనే దేశవ్యాప్త చర్చగా మారింది. ఈ పరిణామంతో రాజకీయ పార్టీలు యువతను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే కాకుండా, ప్రజాభిప్రాయాన్ని శాసించే మరియు ప్రభుత్వాలను జవాబుదారీగా నిలబెట్టే సరికొత్త చైతన్య శక్తిగా గుర్తించాల్సిన అవసరం ఏర్పడింది.

ఇది ప్రజాస్వామ్య విజయం: సోనమ్ వాంగ్‌చుక్

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రత్యక్ష ప్రజాస్వామ్య విజయంగా సోనమ్ వాంగ్‌చుక్ వర్ణించారు. ప్రధాన్ తన రాజీనామాను ప్రకటించిన వెంటనే ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ.. శాంతి, ఓపిక, పట్టుదలకు దక్కిన ఫలితమిది. భయాన్ని వీడి వీధుల్లోకి వచ్చి గళమెత్తిన ప్రతి పౌరుడికి, జెన్ జీ యువతకు అభినందనలు. బాధ్యతాయుత పాలన డిమాండ్‌తో మొదలైన ఈ పోరాటం, ఇకపై విద్యా రంగంలో పారదర్శకమైన విప్లవాత్మక సంస్కరణల దిశగా అడుగులు వేయాలి అని సూచించారు.

దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను అడ్డుకోవడానికే తప్పుకున్నా: ధర్మేంద్ర ప్రధాన్

గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, ఈ విద్యార్థుల నిరసనలను, పరీక్షల వివాదాన్ని దేశ వ్యతిరేక శక్తులు తమ స్వార్థానికి ఉపయోగించుకోకుండా చూడటానికే బాధ్యతతో తప్పుకుంటున్నానని ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు వెల్లడించారు. ఈ పరిణామంతో జంతర్ మంతర్ వద్ద గత కొద్దిరోజులుగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువత మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పాలకులను గద్దె దించాలన్నా, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్నా ప్రజలు, యువత సమైక్యంగా ప్రశ్నిస్తే ఎంతటి ప్రభుత్వమైనా దిగిరాక తప్పదని విద్యార్థి నాయకులు చాటిచెప్పారు.



ఎక్సైజ్ వన మహోత్సవం

తూప్రాన్ జులై 25 న్యూస్

తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్ లో శనివారం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు గ్రామ సమీపంలోని చనిగే చెరువు కట్టపై ఎక్సైజ్ ఎస్ఐ ఎండి అజీజ్ అహ్మద్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఈత మొక్కలు నాటారు ఎక్సైజ్ ఎస్ఐ సర్పంచ్ మాట్లాడుతూ ఈత మొక్కల పెంపకం భవిష్యత్ కాలానికి ఎంతో అవసరం అన్నారు సహజ సిద్ధమైన ఈత కళ్ళు ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుందన్నారు నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత గౌడ కులస్తులు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి ఉప సర్పంచ్ స్వామి పి ఎ సి ఎస్ డైరెక్టర్ గోపి నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు పాలకవర్గ సభ్యులు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

లాఠీలను ఎదిరించి.. ఢిల్లీ పీఠాన్ని కదిలించి..

- నీట్ ఉద్యమంలో జెన్ జీ చారిత్రక విజయం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి, జూలై 25 (సిరి న్యూస్):

నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంతో లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల కలలను కేంద్ర ప్రభుత్వం ఛిద్రం చేసిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దళారులు అమ్ముకోవడం విద్యా వ్యవస్థకే అవమానమన్నారు. ఈ అన్యాయాన్ని ఎదిరిస్తూ ఢిల్లీ వీధుల్లో యువత చేసిన పోరాటం చారిత్రాత్మకమని కొనియాడారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయించడం అత్యంత దారుణమని విమర్శించారు. లాఠీ దెబ్బలకు నెత్తురోడుతున్నా వెనక్కి తగ్గని యువత తెగువ ముందు పాలకుల అహంకారం తలవంచిందన్నారు. దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజా ఆగ్రహం, విద్యార్థుల పట్టువదలని పోరాటం దెబ్బకు చివరికి కేంద్రం మెట్టు దిగక తప్పలేదని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం కేవలం ఒక మంత్రి నిష్క్రమణ కాదని, ఢిల్లీ పాలకుల అహంకారంపై 'జెన్ జీ' సాధించిన చారిత్రాత్మక విజయమని చింతా ప్రభాకర్ అభివర్ణించారు. నీట్ అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారులందరికీ శిక్ష పడేవరకు, బాధితులైన ప్రతి విద్యార్థికీ పూర్తి న్యాయం జరిగే వరకు విద్యార్థులకు, యువతకు తాను ఎప్పుడూ అండగా నిలబడతామని ఆయన స్పష్టం చేశారు.

ఏకలవ్యని త్యాగస్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకం

- గుమ్మడిదలలో ఘనంగా శ్రీ ఏకలవ్య జయంతి వేడుకలు
- ఎరుకల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జయంతి నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



గుమ్మడిదల జులై 25(సిరి న్యూస్)

పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో ఏకలవ్య జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం ఉత్సవాలను జరుపుకున్నారు. గుమ్మడిదల ఏకలవ్య సంఘం అధ్యక్షులు వినోద్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ ఏకలవ్యుని విగ్రహానికి పూలమాల వేసి జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ గురుభక్తి క్రమశిక్షణ, అంకితభావానికి ఏకలవ్యుడు చిరస్మరణీయ ఆదర్శమని అన్నారు. లక్ష్యసాధన కోసం ఆయన ప్రదర్శించిన పట్టుదల, త్యాగస్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఏకలవ్యుని ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రమేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, సంఘం కార్యవర్గ సభ్యులు, సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గోమాత పూజలో పాల్గొన్న ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ప్రతినిధి, జూలై 25:

జగిత్యాల పట్టణంలో సువర్ణ దుర్గ సేవ సమితి వారి ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన గోమాత పూజలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. అనంతరం బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు గోమాత వైభవం గురించి ప్రవచనంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తమహాశేలు అధిక సంఖ్యలో హాజరై వారి గోమాత వైభవం గురించి ప్రవచనాలు విని గోమాత యొక్క గొప్పతనం తెలుసుకొని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

అందరినోటా లక్ష్మీస్ కిచెన్ మాట!

- చేతివృత్తుల మేళాలో వంటకాలపై ప్రశంసలు!
- మెదక్ జిల్లా మహిళకు సందర్శకుల ప్రశంసలు!
- ఖైరతాబాద్ మేళాలో రుచుల సందడి!

ఖైరతాబాద్ జులై25, సిరిన్యూస్:

తెలంగాణ బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో గత పదిహేను రోజులుగా బోనాలు–బిసి చేతివృత్తుల మేళ నిర్వహిస్తున్నారు. ఈ మేళాలో హస్తకళ ప్రదర్శనలతో పాటు, పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఇందులో అందరిని ఓ కిచెన్ ఆకరిస్తోంది. సంప్రదాయమైన వంటల గుమగుమలతో ఓ గ్రామీణ మహిళా నిర్వహిస్తున్న కిచెన్ స్టాల్ పైనే ఇప్పుడు సందర్శకుల ద్రుష్టి. మెదక్ జిల్లా పాపన్నపేట కు చెందిన లక్ష్మి ఆధ్వర్యంలో మేళాలో నిర్వహిస్తున్న లక్ష్మీస్ కిచెన్ ఇప్పుడు అక్కడ అందరికి పసందైన వంటకాలను అందించే ఓ స్టార్ కిచెన్ లా మారింది. గ్రామీణ సంప్రదాయానికి అనుగుణంగా సమయానుకూలంగా చేస్తున్న వంటకాలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. నిత్యం వందలాది మందితో కళకళాడుతున్న ఈ మేళాలో లక్ష్మీస్ కిచెన్ ఎప్పుడు కిక్కిరిసి కనపడుతోంది. ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు హనమంత్ రావు లాంటి ఎందరో రాజకీయ నేతలు, పలు విభాగాల అధికారులు అక్కడ మందుతున్న వంటకాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు.ఇప్పుడు మేళాలో పాపన్న పేటకు చెందిన లక్ష్మి వంటకాలే హాట్టాపిక్ గా మారింది.

స్వచ్ఛమైన వంటకాల నిలయం లక్ష్మీస్ కిచెన్ ప్రత్యేకత:

నిర్వహకురాలు లక్ష్మి!

ప్రభుత్వం నిర్వహించే మేళాలో సందర్శకులకు నాణ్యమైన వంటకాలు అందించడమే లక్ష్మీస్ కిచెన్ ఉద్దేశమని



నిర్వహకురాలు కంచన్పల్లి లక్ష్మి అన్నారు. సందర్శకుల నోటా మా వంటకాలు బాగున్నాయన్న మాట ఇంకా మరింత గొప్ప వంటకాలు చేయడానికి దోహదపడుతుందని ఆమె అన్నారు. అందరికి అమోగ్యమైన శాకాహారం, మాంసాహారం వంటకాలు వండుతున్నామని, గ్రామాల్లో ఇష్టపడే వంటకాలు ఇక్కడ సందర్శకులు ఇష్టపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. తన మేళ సందడిగా ఉండటంపై ఆనందంగా ఉందని, ఇదే తీరుగా ప్రజల ప్రశంసల కోసం ప్రయత్నిస్తామని ఆమె పేర్కొన్నారు. వంట అనేది ఓర్పుతో చేయాల్సిన పని. రుచి ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటె నచ్చుతుంది. అలాంటిది చేసిన ప్రతి వంటకం ఎక్కువ మంది సందర్శకులను మెచ్చుకునేలా చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ప్రజల్లో నాణ్యత, రుచి పై పెరుగుతున్న అవగాహనా మూలంగా ఎక్కడ బాగుంటే అక్కడికే వెళ్తున్నారన్నారు.

200 కోట్లరూపాయల ఖర్చుతో.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం..



పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రతిమ సింగ్.

రామాయంపేట, జూలై 25 (సిరి న్యూస్)

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. రామాయంపేట పట్టణంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా కలెక్టర్ మ్యాప్ ను పరిశీలిస్తూ కన్స్ట్రక్షన్ విధి విధానాలు క్షుణ్ణంగా అధికారులు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణపేట పట్టణంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వేలాది మంది విద్యార్థులు విద్య అభ్యసించే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రూపు దిద్దుకుంటుందన్నారు. నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ లేకుండా ప్రస్తుతం ఉన్న వర్కర్ల కంటే అధికంగా వర్కర్లను ఎంగేజ్ చేసుకుని అత్యంత నాణ్యత ప్రమాణాలతో భవన నిర్మాణ పనులు వేగంగా జరిగేలా పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు,(EWIDC) విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, రామాయంపేట తాసిల్దార్ రజని, సీఎం ఓ రాజు, గణాంక అధికారి నవీన్ మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏ ఈ సఫి తదితరులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్ అభివృద్ధికి మౌలిక వసతులు కల్పించాలి

కమిషనర్‌కు మెట్టు శ్రీధర్ వినతి

పటాన్చెరు, జూలై 25 (సిరి న్యూస్):

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇంటి నంబర్ల కేటాయింపులో ఉన్న సమస్యలను ప్రత్యేక సర్వే ద్వారా పరిష్కరించాలని, ప్రతి



వార్డులో పరిశుభ్రత, చెత్త సేకరణ, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటి కనెక్షన్లు లేని కాలనీలకు పైప్‌లైన్ విస్తరణ చేపట్టి ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు ముందుకు రావాలి..

తెల్లాపూర్‌లో ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం, జూలై 25 (సిరి న్యూస్):

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెల్లాపూర్ డివిజన్‌లోని ఏలియన్స్ స్పేస్ స్టేషన్ అపార్ట్‌మెంట్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీ, ప్రచార రథాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన



కల్పించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కో–ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవినీతి జరగలేదు

- మార్గదర్శకాల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక.
- అర్హులకే ఇండ్ల కేటాయింపు.
- చట్టం విలేకరి వార్త వాస్తవము కాదు.
- విలేకరులు వాస్తవాలు రాయాలి.
- పర్వాత పూర్ సర్పంచ్ కాట్రోతూ తార్య నాయక్..

రామాయంపేట, జులై 25 (సిరి న్యూస్)



రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను గ్రామ సర్పంచ్ తార్య నాయక్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన పర్వతాపూర్ గ్రామంలో ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని స్పష్టం చేశారు. విలేకరులు వాస్తవాలు తెలుసుకొని రాయాలని ఆయన సూచించారు. చట్టం పత్రికలో విలేఖరి రాసిన కథనం అవాస్తవమని ఆయన తెలిపారు. గ్రామంలో మొదటి విడతలో తొమ్మిది ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మరో ఐదు ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, నిజమైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. మూడో విడతలో 23 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి విచారణ అనంతరం 23 మంది అర్హుల జాబితాను ప్రభుత్వానికి పంపించినట్లు వెల్లడించారు. గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన నిరుపేదలకే ఇళ్లు కేటాయించామని ఆయన పేర్కొన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని తార్య నాయక్ ఆరోపించారు. కొందరు వ్యక్తులు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. అలాగే, చట్టం పత్రికకు చెందిన విలేఖరి సర్పంచులు, అధికారులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి చర్యలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తాను అవినీతికి పాల్పడ్డానని ఎవరైనా ఆధారాలతో నిరూపిస్తే ఎలాంటి విచారణకైనా, చర్యలకైనా సిద్ధంగా ఉన్నానని తార్య నాయక్ సవాల్ విసిరారు. ఇక ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని, అలాంటప్పుడు తాను పింఛన్లు ఇప్పించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వార్తలు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిల్లల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర
- ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థను పటిష్టం చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, జూలై 25 (సిరి న్యూస్):

పిల్లల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి చిన్నారికి సురక్షితమైన, భయ మరియు హింస రహిత విద్యా వాతావరణాన్ని కల్పించడం అందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ జి. భవానీ చంద్ర అన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ రూపొందించిన చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్స్ స్కీమ్–2024, తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అవగాహన ఒప్పందంలో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నియమితులైన చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఒక రోజు సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానీ చంద్ర, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. జిల్లాలోని 239 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 239 మంది ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు. బాలలపై జరిగే వేధింపులు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మాదకద్రవ్యాల ప్రభావం, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. పిల్లల రక్షణను అదనపు బాధ్యతగా కాకుండా సమాజానికి చేసే గొప్ప సేవగా భావించాలని హితవు పలకారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు సమర్థవంతంగా పనిచేస్తే బాలల రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. పిల్లలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేసుకుని వారి నమ్మకాన్ని పొందాలని, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. బాలల భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు అత్యంత బాధ్యతగా తీసుకోవాలని, భయంతో సమస్యలను బయట పెట్టలేని పిల్లల తరఫున ఉపాధ్యాయులే ముందుకు వచ్చి అధికారులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బి. సౌజన్య స్కీమ్ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి శ్రీలేఖ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డి.వి.ఆర్. తేజో కార్తీక్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. ధనలక్ష్మి పాల్గొని పోక్సో చట్టాలు, బాలల హక్కులు, న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సంజీవ రెడ్డి, డీఈఓ రోహిణి, డబ్ల్యూడీసీడబ్ల్యూఓ లలిత కుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ రాజారెడ్డి తదితర అధికారులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను సందర్శించిన సింధు ఆదర్శ్ రెడ్డి..

- ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ వేగవంతం చేయాలని సూచన..

రామచంద్రపురం, జూలై 25 (సిరి న్యూస్):



భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ వార్డు కార్యాలయం, హెచ్ఐజీ మాధవనగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లతో మాట్లాడి పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ పురోగతిని తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఫారాల సమర్పణ శాతాన్ని మరింత పెంచేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం అర్హులైన ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ అమీన్‌పూర్ ఏఎంసీ శ్రీధర్, సూపర్‌వైజర్ నారాయణ, యాదగిరి రెడ్డి, ఎం.ఆర్. రావు, మహేష్, వెంకట్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- మంత్రి సీతక్క, ఇన్ చార్జి మంత్రి గడ్డం వివేక్ కు వినతి.. జిల్లా కలెక్టర్ కు మరోసారి విజ్ఞప్తి

గుమ్మడిదల, (సిరి న్యూస్):

గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో గత పాలకవర్గం హయాంలో ప్రారంభమైన గ్రామపంచాయతీ భవన నిర్మాణం నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామపంచాయతీ పరిపాలనా కార్యకలాపాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఈ సమస్యను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. మంత్రి సీతక్క స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపినట్లు తెలిపారు. ఇటీవల గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి అమృతవనం పార్కు ప్రారంభోత్సవానికి హాజరైన జిల్లా కలెక్టర్‌ను సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు కలిసి మరోసారి వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి వెంటనే నిధులు విడుదల చేసి నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ భవనం పూర్తయితే పరిపాలనా సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ భవనం అత్యంత కీలకమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష తులసీదళ అర్చన

- తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా
- భక్తులతో కిటకిటలాడిన ఆలయం



గుమ్మడిదల, జూలై 25(సిరి న్యూస్):

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల పారిశ్రామిక వాడతో పాటు పురపాలక సంఘం కేంద్రం గుమ్మడిదలలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, గోవింద నామస్మరణలు, వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అలంకరణ, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అనంతరం లక్ష తులసీదళ అర్చనను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర పూజలో మహిళలు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలి ఏకాదశి శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన పర్వదినంగా భావించే సంప్రదాయం మేరకు పలువురు మహిళలు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తులసీదళాలు సమర్పించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని వేడుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అర్చనలు, హారతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళా భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మొక్కకు రాఖీ – ప్రకృతికి రక్షణ

తల్లిదండ్రుల భాగస్వామ్యంతో వినూత్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

గుమ్మడిదల, జూలై 25 (సిరి న్యూస్):



పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయురాలు డాక్టర్ వాకిట శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ముందుగా పాఠశాల ఆవరణలోని మొక్కలకు రాఖీలు కట్టి, అనంతరం తమ ఇళ్ల వద్ద ఉన్న మొక్కలకు కూడా అమ్మలతో కలిసి రాఖీలు కట్టి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. నువ్వు నాకు రక్ష... నేను నీకు రక్ష అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొక్కకు రాఖీ, ప్రకృతికి రక్షణ అనే నినాదాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులకు చేరవేశారు. ప్రతి ఇంటిలో పచ్చదనం పెంపొందించాలని, ప్రతి మొక్కను కుటుంబ సభ్యుడిలా సంరక్షించాలని ఉపాధ్యాయురాలు సూచించారు. 2017లో హరితహారం కార్యక్రమంలో విశేష సేవలకు గుర్తింపుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.51 వేల నగదు బహుమతి అందుకున్న ఉపాధ్యాయురాలు తన 37 ఏళ్ల ఉపాధ్యాయ సేవలో ప్రతి పాఠశాలలో మొక్కల పెంపకం, పచ్చదనం పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి పరిరక్షణ బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని, భావితరానికి పచ్చదనం విలువను తెలియజేసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.



దేశ ప్రయోజనాల కంటే రాజకీయాలే కాంగ్రెస్ కు ముఖ్యం.

- దేశ ప్రయోజనాలే బీజేపీ లక్ష్యం.
- కాంగ్రెస్–కమ్యూనిస్టులపై బిజెపి నేత రాగి రాములు.





రామాయంపేట, జులై 25 (సిరి న్యూస్)

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల రాజకీయ వైఖరి మరోసారి దేశ ప్రజల ముందు బహిర్గత మైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మెదక్ జిల్లా ఎస్ ఐఆర్ జిల్లా కన్వీనర్ రాగి రాములు విమర్శించారు. దేశ ప్రయోజనాలు, విద్యార్థుల భవిష్యత్తు, జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధికే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ సంఘటన జరిగినా దానికి పరిష్కారం చూపడం కంటే రాజకీయంగా ఎలా లాభపడాలనే ఆలోచనే కాంగ్రెస్ రాజకీయాలకు మూలమని ఆయన ఆరోపించారు. విద్యా వ్యవస్థలో తలెత్తిన సమస్యలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించి, వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన చోట నైతిక బాధ్యతను కూడా స్వీకరించిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనానికి ఇదే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు మాత్రం ప్రతి అంశాన్ని రాజకీయ ఉద్రిక్తతగా మార్చి యువతలో ఆందోళనలు పెంచే ప్రయత్నం చేస్తున్నారని రాగి రాములు విమర్శించారు. విద్యార్థుల భావోద్వేగాలను రాజకీయ వేదికగా ఉపయోగించుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠ పెరగడం కాంగ్రెస్ కు జీర్ణం కావడం లేదని రాగి రాములు ఆరోపించారు. అందుకే అభివృద్ధి, సంస్కరణలు, జాతీయ భద్రత వంటి అంశాలపై చర్చించకుండా రాజకీయ వివాదాలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో దశాబ్దాల పాటు కొనసాగిన అవినీతి, కుటుంబ పాలన, కుల–మత రాజకీయాలు దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టాయని, కమ్యూనిస్టు పార్టీల రాజకీయాలు కూడా కాలానికి అనుగుణంగా మారలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం స్పష్టమని, "దేశం ముందు – పార్టీ తరువాత – పదవి ఆ తరువాత" అనే భావనతోనే ప్రతి నిర్ణయం తీసుకుంటుందని రాగి రాములు తెలిపారు. దేశ ప్రయోజనం కోసం అవసరమైతే పదవులను కూడా త్యాగం చేసే సంస్కృతి బీజేపీకే ఉందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల రాజకీయ అపప్రచారాలకు ప్రజలు ఇక మోసపోరని, యువత, విద్యార్థులు, రైతులు, మహిళలు అభివృద్ధి రాజకీయాల వైపే నిలుస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ ఐక్యత, అభివృద్ధి, యువత భవిష్యత్తు, విద్యార్థుల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను గమనించాలని రాగి రాములు విజ్ఞప్తి చేశారు.

సర్ ప్రక్రియను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు



నర్సాపూర్ జూలై 25 (సిరి న్యూస్)

మాసాయిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను శనివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి కలిసి ప్రక్రియ పురోగతి గురించి అడిగి తెలుసుకుని, పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు అనంతరం నర్సాపూర్‌లో శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కౌడిపల్లి మండలం ధర్మసాగర్ మాజీ సర్పంచ్ పుండరీకం గౌడ్, వార్డు సభ్యులు జీవన్ గౌడ్, హేమ్లా, స్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజల విశ్వాసమే పార్టీలోకి చేరికలకు కారణమని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

భూ రీ సర్వే అవగాహన

తూప్రాన్ జులై 25 సిరి న్యూస్



తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని హుస్సేన్ పూర్ గ్రామానికి సంబంధించిన భూమి హద్దు బంధులను నిర్ధారించి భూ రి సర్వే నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తూప్రాన్ ఆర్ డి ఓ బావయ్య మాట్లాడుతూ గ్రామంలోని చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు గుర్తించడం జరుగుతుందని అదేవిధంగా రైతుల భూములు ఇతరుల ఆధీనంలో ఉన్న భూముల సర్వే నెంబర్ ప్రకారం భూ సర్వే నిర్వహించడం భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించడం భూ తగాదాలు ఇతర సమస్యలు లేకుండా చూడడం జరుగుతుందని తెలిపారు తూప్రాన్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కొక్కొండ కాశిరెడ్డి నాయకులు మర్యాదపూర్వకంగా ఆర్ డి ఓ బావయ్య తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిలను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆర్ ఐ ప్రేమ్ కుమార్ సర్వేయర్ నర్సింగ్ రావు సంబంధిత అధికారులు సిబ్బంది ప్రజలు నాయకులు పాల్గొన్నారు

లెక్క తేల్చిన రెవెన్యూ' ఆ '3 గుంటలు'కూడా

సర్కార్ ఖాతాలోకి



- అక్రమార్కులకు మైండ్ బ్లాక్
- ప్రభుత్వ స్థలం కబ్జా నుంచి విముక్తి
- ఖరీదైన భూమికి పడిన సర్కార్ సిల్
- అంగుళం అంగుళం లెక్క తేల్చారు
- 3 కోట్ల భూమి గుట్టు రట్టు చేశారు
- అమీన్పూర్ లో భూముల మాఫియా రాజ్యం'చర్యలు

ఎక్కడ'అనే సిరి కథనంతో కదిలిన రెవిన్యూ యంత్రాంగం...

అమీన్ పూర్ జూలై 25 సిరి న్యూస్

అమీన్ పూర్ మండలం బీరంగూడ పరిధిలోని శంభుని గుడి పక్కన ఉన్న సర్వే నంబర్ 783 లో పక్షం రోజుల క్రిందట 142 గజాల భూమిని స్వాధీన పరుచుకున్న హైడ్రా,రెవిన్యూ అధికారుల సమన్వయంతో కంచె ఏర్పాటు చేశారు. మిగిలిన మూడు గుంటల భూమిపై కూడా స్థానికులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, లింగం గౌడ్ లు ఫిర్యాదు చేయడంతో శనివారం తహసిల్దార్ వెంకటేష్ స్వయంగా సైట్ విజిట్ చేసి సర్వాయర్ తో కలిసి సర్వే నిర్వహించి హద్దులను గుర్తించారు. ఇందులో ప్రభుత్వ భూమి వస్తుంది అని హైడ్రా దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.



ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ కఠిన హెచ్చరిక ఈ భూమి ప్రభుత్వానికి చెందినది ఇందులో అతిక్రమిస్తే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయబడును అంటూ ఆయన తెలిపారు. బిల్డర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ప్రభుత్వ భూమిలో ఎంతటి వారైనా సరే నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలకే వినియోగం,స్వాధీనం చేసుకున్న విలువైన భూమి భవిష్యత్తులో ప్రజోపయోగ పనులకు కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సర్వే కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడితోనే బంగారు భవిష్యత్తు



- పాఠాలు బోధించి సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్.
- జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి.
- నాణ్యమైన భోజనం,చదువు, క్రీడలు ప్రతి విద్యార్థి దినచర్యలో ఉండాలి.
- చేగుంట మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

మెదక్ జూలై.25(సిరి న్యూస్)

విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని,అప్పుడే భవిష్యత్ కు మంచి మార్గం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని చేగుంట మండల పరిధిలో గల కేజీబీవీని సందర్శించారు.అన్ని తరగతి గదులలోని విద్యార్థుల సామర్థ్యాలను పరశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ 10వ తరగతిలో ఫాస్ట్ మ్యాథ్స్,గెట్ ఇట్ రైట్ పుస్తకాల ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. వంట గదిలోకి వెళ్లి వంట సరకులను,సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించారు. డైట్ చార్ట్ ప్రకారం వంటలు చేశారా? లేదా? అని అడిగి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ఆరా తీశారు.కేజీబీవీ పరిసరాల చుట్టూ పారిశుద్ధ్య నిర్వహణ బాగుండాలని,ఎలాంటి చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి పోటీ పరీక్షలో మ్యాథ్స్ తప్పనిసరిగా ఉంటుందని,ఫాస్ట్ మ్యాథ్స్ పుస్తకంలోని అంశాలను నేర్చుకుంటే గణితంలో ఉండే లెక్కల సాధన సులభతరం అవుతుందని యూట్యూబ్ వీడియోల కంటే అన్ అకాడమీ తరగతులు చాలా ఉపయోగ పడతాయన్నారు.ప్రణాళికా ప్రకారంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్నీ బోధించాలన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, బి డబ్ల్యు ఓ హేమా భార్గవి, ఎంపీడీవో చెన్నారెడ్డి,గణాంక అధికారి నవీన్ కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వన ప్రక్షాళనతో అటవీ ప్రాంతానికి కొత్త కళ

- నర్సాపూర్‌లో అటవీ ప్రాంతం, చెరువుల పరిసరాల్లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమం

గుమ్మడిదల, జూలై 25(సిరి న్యూస్):

మేడలమ్మ ఆలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు చెరువుల పరిసరాల్లో శనివారం విస్తృత స్థాయి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ పులుల పరిరక్షణ సంఘం, ప్రముఖ వాణిజ్య సంస్థ, తెలంగాణ అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వన ప్రక్షాళన కార్యక్రమంలో 24 మంది స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతం, చెరువుల పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, 20 చెత్త సంచుల నిండా గాజు సీసాలు, 32 చెత్త సంచుల నిండా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో తొలగించారు. సందర్శకుల్లో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందించేందుకు ఐదు సిమెంట్ చెత్త కుండీలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆరు పర్యావరణ అవగాహన ఫలకాలను ఏర్పాటు



చేశారు. పచ్చదనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో విత్తనాలను కూడా అటవీ ప్రాంతంలో వెదజల్లారు. అడవులు, జలవనరులను పరిశుభ్రంగా కాపాడడం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన భాగస్వామ్య సంస్థకు, అలాగే మార్గదర్శకత్వం అందించిన తెలంగాణ అటవీ శాఖ అధికారులకు హైదరాబాద్ పులుల పరిరక్షణ సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

వాన విలయం.. పేదింటి గూడు నేలమట్టం!..





- వర్షా నికి ఇల్లు కూలి.. రోడ్డున పడ్డ కుటుంబం..
- భర్త లేని కుటుంబానికి ప్రకృతి దెబ్బ..
- ఇద్దరు ఆడపిల్లలతో తల్లి కన్నీటి వేడుకోలు..
- ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూపులు..
- విజయ కన్నీళ్లకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.. గ్రామస్తుల డిమాండ్..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 25 (సిరి న్యూస్)

ఆ కుటుంబానికి ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు.. కష్టాల్లోనూ ఇద్దరు ఆడపిల్లలకు తల్లిగా ధైర్యం చెప్పిన ఓ మహిళకు అది నిలువనీడ.. భరోసా.. భవిష్యత్తుపై చిన్న ఆశ. భర్తను కోల్పోయి పదేళ్లుగా ఇద్దరు ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ జీవిస్తున్న వేల్పుల విజయ కుటుంబంపై ప్రకృతి కన్నెర చేసింది. భారీ వర్షం రూపంలో వచ్చిన విపత్తు..ఆ కుటుంబానికి ఉన్న చివరి ఆధారమైన ఇంటినీ కూల్చేసింది. దీంతో విజయ కుటుంబం ఒక్కసారిగా నిలువనీడ కోల్పోయి రోడ్డున పడింది. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామంలో మంగళవారం కురిసిన తీవ్రమైన వర్షానికి వేల్పుల విజయకు చెందిన ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలింది. ఇంటి గోడలు, పైకప్పు కూలిపోవడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లింది. కళ్లముందే ఇల్లు కూలిపోవడంతో విజయతో పాటు ఆమె ఇద్దరు ఆడపిల్లలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు..

పదేళ్లుగా ఒంటరి పోరాటం..

విజయ భర్త చనిపోయి ఇప్పటికే పదేళ్లు గడిచాయి. అప్పటి నుంచి ఇద్దరు ఆడపిల్లలకు తల్లిగానే కాకుండా తండ్రిగా కూడా మారి వారి బాధ్యతలను మోస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఎన్నో కష్టాలు ఎదురైనా తన పిల్లల కోసం అన్నింటినీ భరిస్తూ ముందుకు సాగింది. కష్టాలు వచ్చిన ప్రతిసారీ ఉన్నదానితోనే సర్దుకుంటూ జీవించింది. కానీ ఇప్పుడు ప్రకృతి విపత్తు రూపంలో వచ్చిన వర్షం తనకున్న చివరి ఆశ్రయాన్ని కూడా లేకుండా చేయడంతో విజయ పరిస్థితి మరింత దయనీయంగా మారింది..

కళ్లముందే కూలిన గూడు..

ఏళ్లుగా తమ కుటుంబానికి నీడనిచ్చిన ఇల్లు కళ్లముందే కూలిపోవడం విజయను కన్నీటి పర్యంతం చేసింది. ఇంట్లోని సామాగ్రి ధ్వంసం కావడంతో చేతిలో చిల్లిగవ్వ లేకుండా నష్టపోయినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. భర్త లేని కుటుంబాన్ని ఇన్నేళ్లుగా నడిపించిన తనకు ఇప్పుడు ఇల్లు కట్టుకునే స్థోమత కూడా లేదని, ఇద్దరు ఆడపిల్లలతో ఎక్కడ ఉండాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని వాపోయింది..

ఇద్దరు ఆడపిల్లలతో ఎక్కడికి వెళ్లాలి?..

ఇల్లు కూలిపోవడంతో విజయ కుటుంబం తీవ్ర దిక్కుతోచని పరిస్థితిలో పడింది. వర్షం నుంచి పిల్లలను ఎలా కాపాడుకోవాలి.. రేపటి రోజు ఎక్కడ ఉండాలి.. కూలిన ఇంటిని ఎలా నిర్మించుకోవాలి అనే ప్రశ్నలు ఆ కుటుంబాన్ని వెంటాడుతున్నాయి. భర్తను కోల్పోయిన తర్వాత పదేళ్లుగా ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న విజయకు ఇప్పుడు నిలువనీడ కూడా లేకపోవడం కన్నీళ్లు తెప్పిస్తోంది..


ప్రభుత్వమే ఆదుకోవాలి..

తన కుటుంబ పరిస్థితిని అధికారులు, ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి వెంటనే ఆదుకోవాలని విజయ వేడుకుంటోంది. తమకు ఇందిరమ్మ ఇల్లు అయినా, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా మంజూరు చేసి ఇద్దరు ఆడ పిల్లలతో జీవించేందుకు ఓ సురక్షితమైన గూడు కల్పించాలని కోరుతోంది. ఇల్లు కూలిపోవడంతో ఇంట్లోని సామాగ్రి కూడా పూర్తిగా దెబ్బతిన్నందున జరిగిన నష్టాన్ని అధికారులు పరిశీలించి ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేసింది. ప్రకృతి విపత్తుతో ఇల్లు కోల్పోయిన విజయ కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు తక్షణ సాయం అందించి అండగా నిలవాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు. ఇద్దరు ఆడపిల్లలతో భర్తను కోల్పోయి పదేళ్లుగా ఒంటరిగా జీవిస్తున్న ఓ తల్లికి ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే సాయం కేవలం ఆర్థిక సహాయం కాదు.. ఆమె కుటుంబానికి మళ్లీ నిలువనీడ కల్పించే మానవతా చేయూత. అధికారులు స్పందించి విజయ కుటుంబానికి వెంటనే పక్కా ఇంటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

చెట్ల పొదల్లో చిక్కుకున్న విద్యుత్ స్తంభాలు







సిరి న్యూస్, గుమ్మడిదల

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో జాతీయ రహదారి పక్కన 109 సర్వే నంబర్ కు పోయే దారి వద్ద ఉన్న ఖాళీ స్థలంలోని విద్యుత్ స్తంభాలను చెట్లు, తీగలు పూర్తిగా చుట్టుముట్టాయి. దీంతో స్తంభాలు కనిపించని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మూగజీవాలు, ప్రజలు తెలియక స్తంభాల వద్దకు వెళ్లే ప్రమాదం ఉన్నందున విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్తంభాలకు చుట్టుకున్న చెట్లు, పొదలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

నీట్ ఉద్యమ ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- కొల్కురి నరసింహ రెడ్డి..
- విద్యార్థుల పోరాటానికి లభించిన విజయమిదే..
- అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ

పటాన్చెరు, జూలై 25 (సిరి న్యూస్):

నీట్ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమం, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకుడు కొల్కురి నరసింహ రెడ్డి అన్నారు. శనివారం పటాన్చెరులోని బాబాసాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలపై గత 25 రోజులుగా ఢిల్లీలోతో పాటు పలు రాష్ట్రాల్లో విద్యార్థులు చేపట్టిన ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేసిందని పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని నీట్ విద్యార్థుల పోరాటానికి లభించిన విజయంగా అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, కాంగ్రెస్ నాయకులు రవి



ముదిరాజ్, సాయిలు ముదిరాజ్, వేణు, శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకుడు అక్షిత్, కార్మిక సంఘం నాయకులు రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి శక్తికి విజయం..

- విద్యార్థి ఉద్యమం సక్సెస్.. తెలంగాణలో సంబరాలు.!
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా..
- బీజేపీకి తెలిసిన విద్యార్థి శక్తి..
- మంచిర్యాల జిల్లా మందమర్రి యువజన కాంగ్రెస్ సంబరాలు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 25 (సిరి న్యూస్)

నీట్ పరీక్ష వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఉద్యమ శక్తికి నిదర్శనమని తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడితే విజయం సాధించవచ్చని ఈ పరిణామం మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తూ మంచిర్యాల జిల్లా మందమర్రి అంబేద్కర్ చౌక్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కుల కోసం చేపట్టిన ఉద్యమం కేంద్ర ప్రభుత్వంపై ప్రభావం చూపిందని అన్నారు. విద్యార్థి శక్తి అంటే ఏమిటో నేడు బీజేపీకి తెలిసిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని, యువత, విద్యార్థులు తమ హక్కుల కోసం ముందుండి పోరాడాలని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్, మండల కార్యదర్శి బియ్యపు రవి కిరణ్, మాజీ చెన్నూరు నియోజకవర్గ జనరల్ కార్యదర్శి వడ్లూరి సునీల్ కుమార్, సమాచార ప్రసార బాధ్యుడు చిప్పకుర్తి శశిధర్, పానుగంటి లక్ష్మణ్, తౌసిఫ్, సాత్విక్, ఒజ్జ గణేష్, సాయికిరణ్, ప్రదీప్, రేగుంట కిరణ్, మేర్గు సతీష్, రిత్విక్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

విమర్శలు..మౌనం..మద్దతేనా?

- విమర్శలు ఓ వైపు.. హాజరు మరోవైపు!..
- నాడు విమర్శలు.. నేడు పాల్గొనడమేంటి?
- కాంగ్రెస్ పథకంపై ఎమ్మెల్యే మౌనమేంటి?..
- ఇళ్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరు.. చర్చకు తెర!..
- మౌనం వెనుక మర్మమేంటి? యుగంధర్ రెడ్డి ఫైర్.!





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 25 (సిరి న్యూస్):

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, పేదల సంక్షేమ కార్యక్రమాలపై విమర్శలు గుప్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..అదే ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో పాల్గొనడంపై కాంగ్రెస్ నాయకుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు కాంగ్రెస్‌పై ఆరోపణలు.. నేడు అదే ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వామ్యం.. ఇదేం రాజకీయ వైఖరి? అంటూ ప్రశ్నించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటోందని, ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకుంటోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గతంలో విమర్శలు చేశారని యుగంధర్‌రెడ్డి గుర్తుచేశారు. అదే హౌసింగ్ బోర్డు స్థలాల్లో ఇప్పుడు పేదల కోసం ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణం చేపడుతుంటే.. ఎమ్మెల్యే ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ఎమ్మెల్యే.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల కార్యక్రమానికి ఎందుకు హాజరయ్యారు? అని ప్రశ్నించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని అభినందించకపోవడం వెనుక కారణమేంటని యుగంధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మౌనం అంగీకారానికి సంకేతమా? పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం మంచి కార్యక్రమమేనని ఎమ్మెల్యే కూడా అంగీకరిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. మరోవైపు అదే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తుందని నిలదీశారు. పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు అతీతంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేసే ముందు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కూడా చూడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సూచించారు. ఏది ఏమైనా.. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కావడం.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి పరోక్ష అంగీకారమేనా? అన్న ప్రశ్న ఇప్పుడు కూకట్‌పల్లి రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారిందని మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు..

టేస్టీ.. హెల్దీ.. ఇంకా తృప్తి!

నోటికి రుచి.. శరీరానికి హెల్దీ.. మనసుకు తృప్తి.. కలిగించే ఫుడ్ తినాలనుందా? అయితే ఈ రెసిపీలు తప్పకుండా ట్రై చేయండి. ఆకుకూరలతో తయారుచేసిన రుచికరమైన ఈ టిఫిన్లు తిని ఆరోగ్యంగా ఉండండి. మరి వీటినెలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.





పాలకూర ఆమ్లెట్

కావాల్సినవి
కోడిగుడ్లు – నాలుగు
పాలకూర తరుగు – రెండు కప్పులు
ఉల్లిగడ్డ తరుగు – ముప్పావు కప్పు
ఉప్పు, నల్ల మిరియాల పొడి – తగినంత
వెల్లుల్లి రెబ్బలు – మూడు
కొత్తిమీర – పావు కప్పు
పాలు లేదా నీళ్లు – పావు కప్పు
నూనె – మూడు టేబుల్ స్పూన్లు

తయారీ విధానం : కడాయిలో నూనె వేసి.. వేడి చేయాలి. అందులో తరిగిన వెల్లుల్లి రెబ్బల్ని వేసి వేగించాలి. తర్వాత ఉల్లిగడ్డ తరుగు, పాలకూర తరుగు వేసి వేగించాలి. ఒక గిన్నెలో కోడిగుడ్లు, పాలు, నల్ల మిరియాల పొడి, ఉప్పు, కొత్తిమీర వేసి గిలకొట్టాలి. ఆ మిశ్రమాన్ని పాన్ మీద పోయాలి. దానిపై మూతపెట్టి కాసేపు ఉడికించాలి. ఆ తర్వాత రెండో వైపు తిప్పి కాల్చుకుంటే పాలకూర ఆమ్లెట్ రెడీ. ఇది టేస్టీగా, హెల్దీగా ఉంటుంది. దీన్నినేరుగా తినొచ్చు.



మునగాకు చపాతి

కావలసిన పదార్థాలు
గోధుమపిండి - ఒకటిన్నర కప్పు
మునగాకులు - ముప్పావు కప్పు
కొత్తిమీర తరుగు - అర కప్పు
ఉల్లిపాయలు - రెండు
పచ్చిమిర్చి - ఒకటి
వెల్లుల్లి తరుగు - అర టీస్పూను
అల్లం తరుగు - అర టీస్పూను
కారం - అర టీస్పూను
పసుపు - పావు టీస్పూను
యాలకుల పొడి - పావు టీస్పూను
చాట్ మసాలా - పావు టీస్పూను
ఉప్పు, నీరు - తగినంత
నెయ్యి - ఒక టీస్పూను

తయారీ విధానం : మునగాకు చపాతీ చేయడానికి ముందుగా గోధుమ పిండిని తీసుకోండి. ఒక గిన్నెలో గోధుమ పిండి తీసుకొని అందులోనే సన్నగా తరిగిన మునగాకులు, ఉల్లి తరుగు, కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి తరుగు, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు వేసి బాగా కలపాలి. కారం, పసుపు, యాలకుల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. నీరు వేసి చపాతీ పిండిలాగా కలుపుకోండి. ఆ పిండిని గాలి తగలకుండా మూత పెట్టి పావుగంట సేపు పక్కన పెట్టండి. తర్వాత పిండి ముద్దను చిన్న ఉండలుగా చేసి, చపాతీల్లా వత్తాలి. వాటిని నెయ్యితో కాల్చుకుంటే సరి.



వానాకాలం ఇంట్లోనే ఫిట్‌గా..

డ్రీ పార్క్‌కో, జిమ్‌కో వెళ్లి చెమటలు పట్టేలా ఎక్సర్‌సైజ్‌లు చేసే అలవాటు ఉంటుంది చాలామందికి. కానీ, వానాకాలంలో బయటకు వెళ్లే టైంకి వర్షం పడితే, ఇక అంతే.. ఆ రోజు ఫిట్‌నెస్‌కి డుమ్మా కొట్టినట్టే. అలాకాకుండా రెగ్యులర్ షెడ్యూల్ డిస్టర్బ్ కాకుండా మరో మార్గం ఉంది. అదేంటంటే.. వర్షా కాలం వచ్చినంత మాత్రాన ఫిట్‌నెస్‌కు విరామం ఇవ్వాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఇంట్లోనే సులభమైన వ్యాయామాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చంటారు. అదెలాగ? ఇప్పుడు చూద్దాం!



కుర్చీతో కుస్తీ : ఎక్కడున్నా మీ కుర్చీనే మీ ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్‌గా మార్చుకోవచ్చు. కుర్చీలో నుంచి లేచి కూర్చోవడం కూడా మంచి వ్యాయామమే. నిజానికి మీ బ్యాక్ మజిల్స్‌పై ఇది ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఇక కుర్చీలో నుంచి లేచి అటూ ఇటూ తిరగడం వల్ల కాళ్లకు తగిన వ్యాయామం లభిస్తుంది. వర్షా కాలంలో 10 నిమిషాలు ఏకధాటిగా వర్కవుట్ చేస్తే సరిపోతుంది. కాకపోతే, రోజూ ఒకే తరహా వ్యాయామాలు చేయకూడదు. ఆఫీసు నుంచి ఇంటికి వచ్చిన తరువాత 30 జంపింగ్ జాక్స్ లేదంటే 20 క్రంచెస్ లేదా స్క్వాట్స్ చేయండి.

మెట్లు ఎక్కి దిగినా చాలు : అత్యుత్తమ వ్యాయామాల్లో మెట్లు వాడడం కూడా ఒకటి. ఎక్కువ కేలరీలు ఖర్చు కావాలనుకుంటే ఎక్కువ మెట్లు ఎక్కి దిగితే చాలు. మెట్లపై జాగింగ్ చేస్తున్నట్లుగా ఎక్కడం ద్వారా మరిన్ని కేలరీలు ఖర్చు చేయవచ్చు. దాదాపు 80 శాతం బాడీ వర్కవుట్స్‌ను ఈ వ్యాయామం అందిస్తుంది. ట్రెడ్‌మిల్‌తో పోలిస్తే ఇది బెటర్. ఎందుకంటే చేతులు, భుజాలు, చెస్ట్, బ్యాక్, లోయర్ బాడీ, లెగ్స్ అన్నీ వాడటం జరుగుతుంది. కీళ్లనొప్పులు, గుండె సమస్యలున్న వారు దీనికి దూరంగా ఉండటం మంచిది.



టీ తాగి.. బరువు తగ్గొచ్చా?

బరువు తగ్గాలి అనుకున్న రోజు నుంచి రకరకాల ప్రయోగాలు మొదలుపెడతారు చాలామంది. వాళ్లలో కొందరు భోజనం మానేస్తుంటారు. మరికొందరు వ్యాయామాలు తెగ చేసేస్తుంటారు. అయితే, బరువు తగ్గడానికి చాలా మార్గాలున్నాయి అంటూ ప్రచారం సాగుతోంది. వాటిలో ఒకటి టీ కూడా. అవాక్కయ్యారా! అయితే, అందులో నిజమెంతో తెలుసుకుందాం.

బరువు తగ్గడానికి ఈ మధ్య కొన్నిరకాల టీలు తాగితే చాలు అనే ప్రచారం పెరిగింది. అయితే ఇది పూర్తిగా నిజం కాదు అంటున్నారు నిపుణులు. సాధారణంగా భోజనానికి ముందు, తరవాత ద్రవ పదార్థాలను తీసుకోవడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల తినాలనుకున్న ఫుడ్ పరిమాణం కొంత తగ్గుతుంది. ఇలా చేస్తే కొన్ని రోజులకు కొంత బరువు తగ్గినట్లే కనిపిస్తుంది. కానీ, శరీరంలోని కొవ్వు నిల్వలు కరిగినట్లు కాదు అంటున్నారు నిపుణులు. అలానే, కొన్ని రకాల టీలలోని పోషకాలు... ఒంట్లోని అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. దీనివల్ల కూడా సన్నబడినట్లు అనిపించొచ్చు. అయితే, గ్రీన్, బ్లాక్, ఊలాంగ్ టీలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కానీ బరువు తగ్గడానికి కాదు. అయితే.. బరువు తగ్గాలనుకుంటే సమతులాహారాన్ని తీసుకోవాలి. తగినంత నిద్రపోవాలి. రోజూ ఓ గంటైనా వ్యాయామం చేయాలి. ఇవన్నీ చేస్తూనే టీలు తాగితే బరువుని తగ్గించుకోవచ్చట.. ఆరోగ్యకరంగా!



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.